నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

జమ్మికుంట, మే 5: సేంద్రియ ఎరువులు వాడి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, భావితరాలకు సారవంతమైన నేలను అందించాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి భాగ్యలక్ష్మి, ఉద్యానవన అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. పట్టణంలోని వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయశాఖ, కేవీకే సహకారంతో మడిపల్లి గ్రామంలోని రైతు వేదికలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు హాజరై మాట్లాడారు. రైతులు అధిక మోతాదులో యూరియా, విచక్షణ రహితంగా క్రిమి సంహారక మందులు వాడొద్దన్నారు. పంట మార్పిడి, నీటిని పొదుపుగా వాడుకునే విధానాలపై వివరించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఏడీఏ సునీత, ఏవో, ఏఈవోలు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

ప్రజావాణికి దరఖాస్తుల వెల్లువ

- కలెక్టర్ ఎదుట బాధితుల గోడు
- సమస్యలకు పరిష్కారం చూపాలని విజ్ఞప్తి

దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్

కలెక్టరేట్, మే5: రెండువారాల విరామం తర్వాత సోమవారం మొదలైన ప్రజావాణికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 348మంది ప్రజలు తరలివచ్చారు. వారి సమస్యలకు పరిష్కారం చూపాలంటూ కలెక్టర్‌కు అర్జీ పెట్టుకున్నారు. వారి బాధలు, ఇబ్బందులను ఓపికగా విన్న కలెక్టర్.. వెంటనే పరిష్కారం చూపాలంటూ సంబంధిత శాఖల యంత్రాంగాన్ని ఆదేశించారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్‌బాజ్‌పాయ్, డీఆర్‌వో వెంకటేశ్వర్లు, మైనార్టీ వెల్ఫేర్ అధికారి బీ పవన్‌కుమార్, కలెక్టరేట్ ఏవో గడ్డం సుధాకర్ అర్జీలు స్వీకరించారు.

అధికారుల తీరుపై ఆగ్రహం

ప్రతి సోమవారం ఉదయం పదిన్నర గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుంది. అయితే, సమయం గడిచినా, తమ తమ సమస్యలపై గోడు చెప్పుకొనేందుకు వచ్చే బాధితుల నుంచి అర్జీలు స్వీకరించడం సాధారణంగా జరుగుతుంటుంది. ఈసారి అధికారులు ఇందుకు భిన్నంగా వ్యవహరించారు. ఒం టి గంట కాగానే ఆడిటోరియం లో ప్రవేశ ద్వారాన్ని మూసివేసి, అధికారుల సమావేశం ప్రారంభించారు. మిగిలినవారిని వచ్చే సోమవారం రావాలంటూ సూ చించడంతో అనేక మంది అధికారుల తీరుపై మండిపడ్డారు.

ఇల్లు రాకుండా కమిటీ అడ్డుకున్నది

మాది నిరుపేద ఎస్సీ కుటుంబం. నాకున్న ఇంటి జాగలో రేకులషెడ్డులో ఉంటున్న. ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసిన. అధికారులు వచ్చి పరిశీలించి, నన్ను ఎంపిక చేశారు. మా గ్రామంలోని ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాత్రం నా పేరు తొలగించారు. సొంత ఇల్లు ఉండి, ప్రభుత్వ ఉద్యోగులకు కూడా మా ఊరిలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి. అర్హులకు మాత్రం మొండిచేయి చూపిన్రు. అధికారులు మాలాంటి నిరుపేదలకు పథకాలు అందించాలి.

- కనకం మొగిలి, ముత్తారం (కేశవపట్నం)

కుటుంబ సభ్యులతో కనకం మొగిలి

టెండర్ ప్రకటన
KAMALA INSTITUTE OF TECHNOLOGY & SCIENCE, Singapur, Huzurabad. తేది: 14-05-2025 నుండి 25-05-2025 వరకు NCC క్యాంపులో Grocery: బియ్యం, పప్పు, మసాల దినుసులు, కూరగాయలు సప్లై చేయుటకై టెండర్లు కోరడమైనది. ఆసక్తిగలవారు తమ కొటేషన్‌ను CO 9 (T) బెటాలియన్ పేరిట తేది: 06-05-2025 వరకు ఇవ్వవలసినదిగా కోరడమైనది. చిరునామా: NCC Office, Near D-Mart Road, Karimnagar. Cell: 89190 63799, 8493903101

డీ సెట్ నోటిఫికేషన్ విడుదల

తిమ్మాపూర్, మే5: ప్రభుత్వ వృత్తివిద్యా శిక్షణ సంస్థ (డైట్)లో డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఐఈడీ), డిప్లమో ఇన్ స్కూల్ ఎడ్యుకేషన్ (డీపీఎస్‌ఈ) కోర్సుల్లో ప్రవేశానికి డీసెట్ నోటిఫికేషన్ విడుదలైనట్లు డైట్ ప్రిన్సిపల్ శ్రీరామ్ మొండయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు ఇంటర్‌లో 50 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 45 శాతం ఉత్తీర్ణత ఉండాలన్నారు. సెప్టెంబర్ 1 నాటికి 17ఏండ్ల లోపు ఉండాలని, ఆసక్తిగల ఉమ్మడి జిల్లా విద్యార్థులు ఈ నెల 15లోగా వెబ్‌సైట్ (http:// deecet.cdse.telangana.gov.in) లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

11మంది ఏఈఈల చేరిక

కలెక్టరేట్, మే 5: జిల్లా గృహనిర్మాణ శాఖలో సోమవారం 11మంది అసిస్టెంట్ ఇంజినీర్లు విధుల్లో చేరారు. ఈ సందర్భంగా వారు పీడీ గంగాధర్‌తో కలిసి కలెక్టర్ పమేలా సత్పతిని కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యేలా కృషి చేయాలన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

కార్పొరేషన్, మే 5: కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 12 నుంచి నిర్వహించే ఉచిత వేసవి క్రీడా శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొవాలని కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్, క్రీడాశాఖ సహకారంతో ఉచిత వేసవి క్రీడా శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 6 నుంచి 18ఏండ్ల లోపు విద్యార్థులు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొనాలని సూచించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★**Kolipaka Pavani, W/o Kolipaka Krishna** (Old Name), H.No. 4-17/4, Chandrampet Sircilla Mandal, Rajanna Sircilla Dist., my Name is changing to **Sandupatla Navya, W/o. Kolipaka Krishna** (New Name) NTK-000

★**Lokam Varsha, W/o Lokam Venkatesham** (Old Name), H.No. 11-3-108/1, B.Y. Nagar, Sircilla Town and Mandal, Rajanna Sircilla Dist., my Name is changing to **Sabbani Thirumala, W/o. Lokam Venkatesham** (New Name) NTK-000

CHANGE OF NAME

★**Koduri Vajravva alias Laxmi, W/o Koduri Laxmipathi,** H.No. 9-2-9 Nehrunagar, Sircilla town and mandal, Rajanna Sircilla Dist., My name is changing to **Koduri Vajravva W/o. Koduri Laxmipathi** (New Name) NTK-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

మానకొండూర్: ఈదురుగాలులకు కూలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్

గంగాధర: వ్యవసాయ మార్కెట్‌లో తడిసిన ధాన్యం సంచులు

ఈదురుగాలుల బీభత్సం

- అకాల వర్షంతో అపార నష్టం
- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం
- నేలవాలిన మామిడికాయలు

చిగురుమామిడి నేలరాలిన మామిడికాయలను పరిశీలిస్తున్న బీఆర్‌ఎస్ బృందం సభ్యులు

మానకొండూర్/గంగాధర/రామడుగు, మే 5: పలు మండలాల్లో ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. పలు గ్రామాల్లోని మామిడి తోటల్లో కాయలు నేలరాలగా, కోత దశలో ఉన్న వరి చేనులో వడ్లు రాలిపోయాయి. వడగండ్ల వానతో కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయ్యింది. మానకొండూర్ మండలం జగ్గయ్యపల్లి, లక్ష్మీపూర్, ఈదుల గట్టెపల్లి, రంగపేట, వెల్ది, వేగురుపల్లి గ్రామాల్లోని మామిడి కాయలు రాలిపోయాయి. అలాగే ఈదురు గాలులకు విద్యుత్‌శాఖకు ₹3లక్షల నష్టం వాటిల్లినట్లు మానకొండూర్ ఏఈ ఆర్ సత్యనారాయణ తెలిపారు. మండల కేంద్రంతోపాటు రంగపేట, వెల్ది, వేగురుపల్లి, నాలుగు ట్రాన్స్ ఫార్మర్ల స్ట్రక్చర్స్ నేలకూలడంతో దాదాపు ₹2లక్షలు, మానకొండూర్ సెక్షన్ పరిధిలో 10 విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో దాదాపు ₹లక్ష నష్టంవాటిల్లినట్లు తెలిపారు. అలాగే గంగాధర మండలంలోని అన్ని గ్రామాలతోపాటు రామడుగు మండలం వెలిచాల, వెదిర, దేశ్‌రాజ్‌పల్లి, షానగర్, పందికుంటపల్లి, కిష్టాపూర్, వన్నారం, కొక్కెరకుంటలో సాయంత్రం సుమారు గంటపాటు అకాల వర్షం కురిసింది. దీంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది. మామిడి తోటల్లో కాయలు రాలిపోగా, అన్నదాతలకు తీవ్ర నష్టం వాటిల్లింది.

అన్నదాతలను ఆదుకోవాలి

చిగురుమామిడి, మే 5: అకాలవర్షం, వడగండ్ల వాన బీభత్సంతో నేలరాలిన మామిడి తోటల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముదిమాణిక్యం, గాగిరెడ్డిపల్లి, గురుకులపల్లె, తదితర గ్రామాల్లో నేలరాలిన మామిడి తోటలు, వరి ధాన్యాన్ని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్యతో కలిసి సోమవారం ఆయన పరిశీలించారు. ముదిమాణిక్యంలో తమకున్న పదెకరాల మామిడితోటలో కాయలు పూర్తిగా నేలరాలాయని బాధితులు జక్కుల రవి, జక్కుల మహేశ్ ఆవేదన చెందారు. ప్రభుత్వం ఎకరానికి రూ.50వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ నాయకులు జక్కుల రవీందర్, సన్నీల వెంకటేశం, మల్లికార్జున్‌రెడ్డి, నరసింహారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు బోయిని రమేశ్, కలవల సంపత్‌రెడ్డి, చెప్యాల నారాయణరెడ్డి, బండి అంజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రయ్య, తదితరులు ఉన్నారు.

జిల్లాలో భారీ వర్షం

కార్పొరేషన్, మే 5: జిల్లాలో సోమవారం రాత్రి భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం ఎండ తీవ్రత ఎక్కువగా ఉండగా, సాయంత్రం వరకు చల్లబడ్డ వాతావరణం ఉరుములు, మెరుపులు, గాలులతో కూడిన వర్షం కురిసింది. గంగాధర, శంకరపట్నం, కరీంనగర్‌తో పాటు పలు మండలాల్లో భారీ వర్షం పడింది. ఈదురుగాలులకు పలు గ్రామాల్లో మామిడి పంట నష్టపోగా, గంగాధర మండలంలో వరిధాన్యం నష్టం కలిగింది. పలు చోట్ల ఈదురు గాలులకు చెట్ల కొమ్మలు విరిగి పడడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.

గ్రౌండింగ్ పూర్తి చేయాలి

కలెక్టరేట్, మే 5: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వెటర్నరీ ఉప కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో ఇదివరకే మంజూరైన మౌలిక సదుపాయాల పనులకు సంబంధించి గ్రౌండింగ్ వర్క్ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి తర్వాత కలెక్టరేట్‌లో అన్ని శాఖల హెచ్‌వోడీలు, ఎంపీడీవోలతో సమావేశమై, మాట్లాడారు. ప్రహరీ, టాయిలెట్స్, కిచెన్ షెడ్ వంటి మౌలిక అవసరాల నిర్మాణానికి పనులు మంజూరు చేశామని తెలిపారు. కొన్ని అభివృద్ధి పనులకు ఇప్పటికీ గ్రౌండింగ్ వర్క్ పూర్తి కాలేదన్నారు. సంబంధిత శాఖల హెచ్‌వోడీలు, హెచ్‌ఎంల ప్రత్యేక చొరవతో ఈ నెల 31లోగా గ్రౌండింగ్ పూర్తి చేయాలన్నారు. రాజీవ్ యువ వికాస యోజన దరఖాస్తుల విచారణ ప్రక్రియ ముగిసిన వెంటనే దరఖాస్తుదారుల వివరాలు బ్యాంకులకు పంపించాలని సూచించారు. అర్హత ఉన్న లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలన్నారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, జీపీ భవనాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరమ్మతులకు పరిపాలనా అనుమతులు ఇచ్చామని తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణ నీటిపారుదల, మిషన్ భగీరథ అధికారులు నీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పేయి, డీఆర్వో వెంకటేశ్వర్లు, డీటీడీవో పవన్‌కుమార్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా మంజుల

వీణవంక, మే 5: మండల తహసీల్దార్‌గా జీ మంజుల సోమవారం కార్యాయలంలో బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ విధులు నిర్వర్తించిన గుర్రం శ్రీనివాస్ సాధారణ బదిలీల్లో భాగంగా సైదాపూర్ మండలానికి వెళ్లగా, అక్కడ తహసీల్దార్‌గా పని చేసిన జీ మంజుల ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు డీటీ నిజామొద్దీన్, సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు.

వారి పిల్లలను చేర్పిస్తేనే పట్టించుకుంటరు

- ఉద్యోగులు, ప్రజాప్రతినిధుల పిల్లలను ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివించాలి
- ప్రజావాణిలో కరీంనగర్ అదనపు కలెక్టర్‌కు ఓ విద్యార్థిని వినతి

అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌కు వినతిపత్రం ఇచ్చి మాట్లాడుతున్న చిన్నారి బామండ్ల అక్షర

కరీంనగర్ కలెక్టరేట్, మే 5 : ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధుల పిల్లలను ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే చదివిస్తేనే వాటిని పట్టించుకుంటారని, దీనికోసం ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు విడుదల చేసి చర్యలు తీసుకోవాలని ఓ విద్యార్థిని సోమవారం కరీంనగర్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌కి వినతిపత్రం అందజేసింది. ఇల్లంతకుంట మండలంలోని కేజీబీవీ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న గన్నేరువరం మండలం చీమలకుంటపల్లికి చెందిన బామండ్ల సంగీత-రవీందర్ కుమార్తె అక్షర ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు మాత్రమే చదువుతుండడంతో నిర్లక్ష్యం తాండవిస్తోందని తెలిపింది. దీనిని దృష్టిలో పెట్టుకుని వాచ్‌మన్ నుంచి మొదలు జిల్లా ఉన్నతాధికారుల వరకు, వార్డు మెంబర్ నుంచి ముఖ్యమంత్రి దాకా వారి కుటుంబాల్లోని పిల్లలు ప్రభుత్వ విద్యాసంస్థలు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో మాత్రమే వసతి పొందుతూ, విద్యనభ్యసించేలా నిబంధనలు విధిస్తూ ఉత్తర్వులు విడుదల చేయాలని కోరింది. అలాగే, పలువురు ప్రభుత్వ అధికారులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ఈ-మెయిల్ ద్వారా అందజేస్తున్నట్లు పేర్కొన్నది.

హత్యాయత్నం కేసులో ఒకరి అరెస్ట్

కరీంనగర్, మే 5 (నమస్తే తెలంగాణ): కరీంనగర్ పట్టణంలోని సిక్కువాడిలో గతనెల 18న జరిగిన హత్యాయత్నం కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. సిక్కువాడిలోని అమ్మ మెస్‌లో వంట పని చేస్తున్న అన్నమనేని మంజులను ఆమె భర్త అన్నమనేని కొమురయ్య హత్య చేయాలని ప్రయత్నించాడు. హోటల్‌లోని పొయ్యిపై ఉన్న వేడి కూరను మంజుల మీద పోయడంతో ఆమె ముఖం, ఛాతి, వీపు భాగాల్లో తీవ్రంగా గాయాలయ్యాయి. హోటల్ యజమాని విజయ్ వెంటనే 108 అంబులెన్స్ ద్వారా మంజులను దవాఖానకు తరలించారు. మంజుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాజన్న కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో నిందితుడు కొమురయ్యను సోమవారం అరెస్ట్ చేశారు. న్యాయస్థానంలో హాజరుపర్చగా, రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొమురయ్యకు మొదటి నుంచి భార్యపై అనుమానం ఉండేదని, గతంలో మంజుల మహిళా పోలీస్ స్టేషన్‌లో భర్తపై ఫిర్యాదు చేసింది. ఈ కారణంగా కొమురయ్య తన భార్యపై కక్ష పెంచుకుని ఆమెను చంపాలని ప్రయత్నించాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

చెత్త తక్కువ వచ్చేలా చూడాలి

కార్పొరేషన్, మే 5: డంపింగ్ యార్డుకు చెత్త తక్కువ వచ్చేలా చూడాలని నగర కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ పేర్కొన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా సోమవారం నగరంలోని భగత్‌నగర్, విద్యానగర్‌లో పర్యటించారు. తడి, పొడి చెత్తను వేరు చేసే ప్రక్రియపై మహిళలను, అపార్ట్‌మెంట్ ప్రజలను అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలోని డంపింగ్ యార్డుకు చెత్తను తగ్గించేందుకు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తడి చెత్త ద్వారా కంపోస్ట్ ఎరువులు తయారు చేస్తున్నామని, పొడి చెత్తను డీఆర్ సీసీలకు తరలించి వస్తువులను వేరు చేసి రీసైక్లింగ్ ప్రక్రియకు పంపిస్తున్నట్లు చెప్పారు. డంపింగ్‌యార్డులో బయోమైనింగ్ ప్రక్రియను నిరంతరంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. స్థానిక ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని త్వరలో వేస్ట్ ఎనర్జీ ప్లాంట్, బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రణాళికలు వేస్తున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా చెత్తను వేరు చేసి అందిస్తే రాబోయే రోజుల్లో నగరం చెత్త ఫ్రీ నగరంగా మారుతుందని తెలిపారు. ఇక్కడ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ స్వామి, తదితరులు ఉన్నారు.

'ఇంటర్'లో ప్రవేశాలకు ఆహ్వానం

శంకరపట్నం, మే 5: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సరిత సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 5నుంచి 20వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, గ్రూపులకు గానూ ఒక్కో గ్రూప్‌లో 40సీట్లు ఉన్నట్లు చెప్పారు. బాలికలకు ఉచిత హాస్టల్ వసతి సదుపాయం ఉందన్నారు. ఈ నెల 27నుంచి 31 వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్, జూన్ 1 నుంచి తరగతులు ప్రారంభం అవుతాయని వెల్లడించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తిమ్మాపూర్, మే5: మండల కేంద్రంలోని మోడల్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైనట్లు ప్రిన్సిపాల్ వనజ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు ఈ నెల 20లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

సార్వత్రిక సమ్మెలో ఆశాలు

విద్యానగర్, మే 5: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఆశ కార్యకర్తలు భాగస్వాములు అవుతామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏవో ఖాదర్‌కి సోమవారం సమ్మె నోటీస్ అందించారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేళ్ల శ్రీలత మాట్లాడుతూ, 20ఏండ్లుగా వెట్టిచాకిరీ చేస్తున్నామని, ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆశ కార్యకర్తలను కార్మికులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలన్నారు. ఈ సమ్మెలో జిల్లాలోని ఆశ కార్యకర్తలు భాగస్వాములవుతారని తెలిపారు. ఇక్కడ జిల్లా అధ్యక్షురాలు శారద, మహిళా నాయకులు రాజమణి, రజిత, లత, లక్ష్మి సుజాత, సరిత, రోజా, సరిత, సరోజన, భారతి, తదితరులు ఉన్నారు.

ప్రమాదాలను నివారిద్దాం

జమ్మికుంట, మే5: విద్యుత్ ప్రమాదాలను నివారించడం అందరి బాధ్యత అని ఎస్ఈ రమేశ్‌బాబు (ఆపరేషన్) పేర్కొన్నారు. సోమవారం జమ్మికుంట పట్టణంలోని సువర్ణ ఫంక్షన్‌హాల్‌లో విద్యుత్ భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించగా, ఆయన హాజరై మాట్లాడారు. విద్యుత్ ప్రమాదాల నివారణలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విద్యుత్ భద్రతకు సంబంధించిన వాల్‌పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఇక్కడ డీఈ లక్ష్మారెడ్డి, ఏడీఈలు ఉపేందర్, రాజేందర్, ఏఈలు, తదితరులు ఉన్నారు.

దేశానికి అండగా నిలుద్దాం

- ప్రతి ఒక్కరూ ఆర్థిక సహాయం అందించాలి
- కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్‌సింగ్
- సిక్కుల నుంచి రూ.13,013 విరాళం


మాట్లాడుతున్న మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్

కరీంనగర్ కార్పొరేషన్, మే 5: ప్రస్తుత యుద్ధ పరిస్థితుల దృష్ట్యా దేశాన్ని ఆర్థికంగా మరింత బలోపేతం చేయాలంటే దేశంలో ఉన్న ప్రతిఒక్కరూ ఆర్థికంగా ఎంతో కొంత డబ్బును విరాళంగా ఇవ్వాల్సిన సమయం వచ్చిందని మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ సూచించారు. సోమవారం కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిక్కులతో కలిసి ఆయన మాట్లాడారు. కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ప్రతి ఒక్కరూ ఖండిస్తున్నారని తెలిపారు. ఉగ్రవాదాన్ని సమూలంగా అంతమొందించాలంటే ఇదే సరైన సమయమన్నారు. ప్రస్తుతం నెలకొన్న యుద్ధ వాతావరణంలో దేశం యుద్ధం చేయడానికి ఆర్థిక ఇబ్బందులు రాకుండా, దేశ ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండాలంటే ప్రతి పౌరుడు తమకు తోచినంత ఆర్థికంగా అండగా నిలవాల్సినా సమయం వచ్చిందన్నారు. ఇలాంటి అవకాశం మళ్లీ రాదని, దేశం కోసం ఏం చేశామని ఆలోచించే అవకాశం ఇదేనన్నారు. దేశంలోని సైనికులకు ఆయుధాలను, మందుగుండు సామగ్రిని అందించాలంటే ఆర్థికంగా బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం ఉద్యోగులందరూ తమ ఒక్క రోజు వేతనాన్ని దేశ సైనికులకు అందించాలన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని తామంతా కలిసి రూ.13,013 ను కలెక్టర్ ద్వారా దేశానికి పంపిస్తామని చెప్పారు. గురునానక్ చెప్పినట్లు తేరీ హీ తేరీ అన్నట్లుగానే ఈ డబ్బును దేశం కోసం పంపించనున్నట్లు తెలిపారు.

డ్రగ్స్ నిర్మూలనకు పోరు యాత్ర

చిగురుమామిడి, మే 5: మండల కేంద్రంలోని రైతు వేదికలో డ్రగ్స్ నిర్మూలన కోసం జేఏసీ నియోజకవర్గ చైర్మన్ కవ్వ లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలనపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, డ్రగ్స్ నిర్మూలనకు ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఇక్కడ నియోజకవర్గ కోఆర్డినేటర్ ద్యాగల సారయ్య, గీకురు రవీందర్, నాగెల్లి లక్ష్మిరెడ్డి, ఆయా పార్టీల నేతలు గూడెం లక్ష్మి, మామిడి అంజయ్య, చెప్యాల ప్రకాశ్, ఉప్పుల కుమారస్వామి, కోడూరు శ్రీదేవి, వేముల జగదీష్, సత్యనారాయణరెడ్డి, చిట్టిమల్ల రవీందర్, ఏపీఎం సంపత్, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు సంపత్, సత్యనారాయణ, వెంకటమల్లు, వెంకటేశ్వర్లు ఉన్నారు.

మామిడితోటలకు తీవ్ర నష్టం

చిగురుమామిడి, మే 5: గాలివాన బీభత్సానికి మండలంలో మామిడి తోటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని డివిజనల్ హార్టికల్చర్ అధికారిని మంజువాణి పేర్కొన్నారు. ముదిమాణిక్యం, ఇందుర్తి, గునుకులపల్లి, లంబాడిపల్లిలోని పలు తోటల్లో నేలరాలిన మామిడికాయలను పరిశీలించారు. ముదిమాణిక్యంలో జక్కుల రవికి చెందిన ఐదెకరాల మామిడి తోట గాలివాన బీభత్సానికి రాలిపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని, నష్టపోయిన మామిడి తోటల నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. గాలివాన బీభత్సానికి దెబ్బతిన్న ఇండ్లను ఎంపీవో రాజశేఖర్‌రెడ్డి పరిశీలించారు. ఇందుర్తిలో అందె రాములు, మంద రాజమల్లు ఇల్లు వర్షానికి కూలిపోగా, ఇంటి పై కప్పు రేకులు లేచిపోయాయి. సోమవారం వాటిని పరిశీలించారు. మండలంలోని 150ఎకరాల మామిడి తోటలో కాయలు రాలాయన్నారు. ఇక్కడ జీపీ కార్యదర్శి సుమంత్, తదితరులు ఉన్నారు.

తిరుపతినాయక్‌ను పరామర్శ

మాజీ వైస్ ఎంపీపీని పరామర్శిస్తున్న సుంకె రవిశంకర్

కార్పొరేషన్/కొత్తపల్లి, మే 5: బీఆర్‌ఎస్ రజతోత్సవ సభ బస్సుల ఏర్పాట్లో భాగంగా కొత్తపల్లి మాజీ వైస్‌ఎంపీపీ తిరుపతినాయక్ ప్రమాదవశాత్తు గాయపడ్డారు. ఈ క్రమంలో సోమవారం ఆయనను చింతకుంట శాంతినగర్‌లో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శించారు. వీరి వెంట గ్రంథాలయ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నేత గంగయ్య ఉన్నారు.

భూ సమస్యలుంటే దరఖాస్తులు చేసుకోవాలి

సైదాపూర్, మే5: భూ సమస్యలుంటే దరఖాస్తులు చేసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీకిరణ్ సూచించారు. భూభారతి పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఆకునూర్ , గొడిశాల గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ హాజరై, దరఖాస్తులు స్వీకరించారు. ఆకునూర్‌లో 198, గొడిశాలలో 72 భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. ఇక్కడ కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్, తహసీల్దార్ గుర్రం శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ దొంత సుధాకర్, పీఏసీఎస్ చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి, తదితరులు ఉన్నారు.

బాల సంస్కార కార్యక్రమం

విద్యానగర్, మే 5: మాధవ సేవా సమితి కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో వేసవి సెలవుల్లో భాగంగా బాల సంస్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐదేండ్లుగా ఏటా జరుగుతున్న మాతృ వందన సంస్కార కార్యక్రమంలో భాగంగా బాలబాలికలకు తల్లిదండ్రుల విశిష్టతను తెలియజేశారు. ప్రథమ దైవం తల్లిదండ్రులేనని, వారిని పూజించే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రోగ్రాంలో భాగంగా నిర్వాహకుడు మధుసూదన్‌రావు పిల్లలకు యోగా, ధ్యానం, భజన, దేశభక్తి గురించి వివరించారు. కుటుంబ వ్యవస్థ, మన ధర్మం పద్ధతులపై ప్రధాన వక్త సుధాకర్ అవగాహన కల్పించారు. పిల్లలపై టీవీ సీరియల్, సెలబ్రిటీ షోల దుష్ప్రభావంపై మాధవ సేవా సమితి అధ్యక్షుడు సీఏ నిరంజన్‌చారి వివరించారు. ఇక్కడ నగర కార్యవాహ చామ మహేశ్వర్, తదితరులు ఉన్నారు.

డంప్‌యార్డు తొలగించాలని సీపీఐ ధర్నా

కార్పొరేషన్, మే 5: కరీంనగర్ బైపాస్ రోడ్డులోని డంప్‌యార్డును వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, నాయకుడు పైడిపల్లి రాజు మాట్లాడుతూ, నగరాన్ని అనుకొని ఉన్న డంప్‌యార్డుతో ప్రజలు తీవ్ర ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. డంప్‌యార్డు నుంచి వస్తున్న పొగ వల్ల వచ్చే కాలుష్యంతో ప్రజలు అనారోగాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. గతంలో డంప్‌యార్డును పూర్తిగా తొలగిస్తామని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ చెప్పినా, ఇప్పటి వరకు పనులు సాగడంలేదన్నారు. దీని విషయంలో స్థానిక కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించకుంటే కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు న్యాలపట్ల రాజు, కసిరెడ్డి మణికంఠరెడ్డి, కిన్నెర మల్లమ్మ, యుగంధర్, సాంబరాజు, రవి, రమేశ్, మురళి, అరవింద్, అంజన్న, వెంకటేశ్, సురేశ్, కిరణ్, సత్యనారాయణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు ఎత్తివేయాలి

కలెక్టరేట్, మే 5:కోతిరాంపూర్ శివారులో గల డంపింగ్ యార్డు ఎత్తివేసి, అనారోగ్యాల బారినుంచి తమకు విముక్తి కల్పించాలంటూ డంపింగ్‌యార్డు బాధితులు కోరారు. సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. స్పందించిన కలెక్టర్, ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యకు త్వరలోనే పరిష్కారం చూపుతామని హామీఇచ్చారు. ఇక్కడ బాధితులు గుణేందర్‌రెడ్డి, ఇజ్జగిరి శ్రీనివాస్, కొంతాల చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌పటేల్, చంద్రమౌళి, రాజేశం, వెంకటరమణారెడ్డి ఉన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, మే 5: విద్యుత్ తీగల కింద చెట్ల కొమ్మల తొలగింపు పనుల నేపథ్యంలో మంగళవారం నగరంలోని పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్-2 ఏడీఈ లావణ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 8.30నుంచి 10.30 గంటల వరకు రాంనగర్, శివనగర్, ప్రగతినగర్, మార్కండేయ నగర్, సప్తగిరికాలనీ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

ప్లాస్టిక్ దుకాణాలపై తనిఖీలు

కార్పొరేషన్, మే 5: నగరంలోని ప్లాస్టిక్ విక్రయ షాపులపై సోమవారం నగరపాలక పారిశుధ్య అధికారులు తనిఖీలు నిర్వహించారు. టవర్‌సర్కిల్‌లో పలు వ్యాపార దుకాణాల్లో సుమారుగా వంద కిలోల సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను సీజ్ చేశారు. మొత్తం ఆరు దుకాణాలకు రూ.24వేల జరిమానా విధించారు. ఎవరూ కూడా ప్లాస్టిక్ వాడకూడదని కోరారు. ఇక్కడ ఎన్విరాల్‌మెంట్ ఇంజినీర్ స్వామి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు వెంకన్న, శ్రీనివాస్, నర్సోత్తమ్, శ్రీధర్, మల్లేశం, మెప్మా సీవో తిరుపతి, జవాన్ నర్సయ్య ఉన్నారు.

మహాసభను విజయవంతం చేయాలి

విద్యానగర్, మే 5: గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ ఆధ్వర్యంలో వచ్చే ఆగస్టు 30, 31న అమెరికా వాషింగ్టన్‌లో నిర్వహించే మహాసభలను మున్నూరుకాపులు విజయవంతం చేయాలని మున్నూరుకాపు సంఘం అపెక్స్ కమిటీ గౌరవ చైర్మన్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండిసంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. మహాసభల కు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం ఆయన స్థానిక జ్యోతినగర్‌లో ఆవిష్కరించారు. ఇక్కడ రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్, మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్‌పటేల్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్ పటేల్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఆర్‌వీ మహేందర్ పటేల్, నాయకులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

వీణవంక, మే 5: మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో సోమవారం పోలీసులు ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్ఐ సాయికృష్ణ మాట్లాడుతూ, సైబర్ మోసాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. సైబర్ నేరం జరిగితే వెంటనే పోలీసులను సంప్రదించాలని, 1930 సైబర్ క్రైం నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు.